వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి

- అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు
- ఆర్యవైశ్యుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: ప్రజలకు అన్నివిధాలుగా మేలు చేసిన వైఎస్సార్‌సీపీకి కలిసికట్టుగా అండగా నిలవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు చేశామని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చామన్నారు. బుధవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ సమావేశ భవనంలో ఆర్యవైశ్య సోదరులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమావేశం నిర్వహించారు. ముందుగా అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం అధ్యక్షులు మేడం ఆంజనేయులు, తాళేపల్లె నాగేంద్ర, పెద్దలు తల్లం నాగభూషణంతో కలిసి ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్యలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ న్యాయం చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మధ్యవర్తిత్వం అనే మాటే లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందజేశామన్నారు. మండల కేంద్రాలతోపాటు ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించామని, మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. తమ పెదనాయన దివంగత కాటసాని నరసింహారెడ్డి అవుకు ఆర్యవైశ్యులతో ఉన్న బంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని గుర్తు చేశారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

గత ఎన్నికల్లో అవుకు మండల ఆర్యవైశ్యులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు అంకితభావంతో కృషి చేశారని, వచ్చే ఎన్నికల్లోనూ తనతోపాటు ఎంపీ పోచాకు అత్యధిక మెజార్టీ అందించాలని ఎమ్మెల్యే కాటసాని కోరారు. వ్యాపారంలోనూ సేవా దృక్పథాన్ని అవలంభించే ఆర్యవైశ్యులకు తానెప్పుడూ అండగా ఉంటానన్నారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తేవాలని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బనగానపల్లె మండలంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఆర్యవైశ్యుల వ్యాపారాలకు పోటీ పడుతూ ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో స్థానిక వ్యాపారులకు తాను మద్దతుగా నిలిచానని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు మల్లెల సునీల్, విశ్వం, తాళేపల్లె బాబు, జనార్దన్, మెడికల్ షాప్ సత్యం, మేడం సతీష్, సురేష్, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు

బనగానపల్లె రూరల్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, అల్లా దయ కోసం నెల రోజుల పాటు ముస్లిం సోదరులు కఠిన ఉపవాసదీక్షలు పాటిస్తారన్నారు. అల్లా ఆశీర్వాదం ఉండాలని, సంతోషంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కాటసాని సూచించారు.

ఆకుమళ్లలో టీడీపీకి భారీ షాక్

- ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్న ఆకుమల్ల గ్రామస్తులు

అవుకు: సంజామల మండల పరిధిలోని ఆకుమళ్లలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. అవుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆకుమళ్లలోని టీడీపీకి చెందిన 40 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నాయి. మాలే సురేష్, నూలి సురేష్, శ్రీరాముల అంజలి, శ్రీరాముల సుధ, శ్రీరాముల మరియమ్మ, శ్రీరాముల జయమ్మ, శ్రీరాముల రవి, శ్రీరాముల ప్రసాద్, శ్రీరాముల సుధాకర్, శ్రీరాముల రాజశేఖర్, కోగిల పెద్ద సంటి, శ్రీరాముల శాంతయ్య, మర్రి పురుషోత్తమ్, శ్రీరాముల యాకబ్, గంధం ఆధామ్, మూలింటి ఓబులేస్, మూలింటి సుధాకర్, శ్రీరాముల మోజేష్, అన్నయ్య, శ్రీరాముల ఏసన్న, నూలి కొండయ్య, నూలి పుల్లయ్య, ఆటో సామేల్, తాటిమాను సుంకన్న, శ్రీరాముల రాజు, బాలస్వామి, కలింగిరి లక్ష్మయ్య, నాసారి సుంకన్న, శ్రీరాముల రాజు, మల్లు తిమ్మయ్య, మంగలి గోవిందు, చాకలి సత్యం, చాకలి గోపాల్, నూలి రాజశేఖర్, నూలి రాజేష్, నూలి ప్రసాద్, మన్నె సునీల్, డానియేల్, సిసింద్రీ, పాదం దేవసహాయం తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రామన్న, ఆకుమళ్ల గ్రామ నాయకులు గౌరిగారి వెంకటేశ్వరరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శీలారెడ్డి, ముక్కర కిరణ్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీరాముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు సహించం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డోన్ : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులపై టీడీపీ నాయకుడు, న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, సీనియర్ నాయకులు దినేష్‌గౌడ్, ఆర్‌ఈ రాజవర్దన్ హెచ్చరించారు. మంత్రి బుగ్గన స్వగృహంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాస్కర్‌నాయుడు తీరును వారు తప్పుపట్టారు. మొన్నటి వరకు వైఎస్సార్‌సీపీలో కొనసాగిన భాస్కర్ నాయుడు తన స్వార్థం కోసం టీడీపీలో చేరిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. తమ గ్రామం వెంకటనాయునిపల్లెకు డబుల్ రోడ్డు వేసిన మంత్రి రుణం ఈ జన్మలో తీర్చుకోలేమని ఆనాడు అన్న భాస్కర్‌నాయుడు నేడు ఇలా ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమన్నారు. భాస్కర్ నాయుడు మండలంలోనే అతి పెద్ద భూకబ్జాదారుడనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ఆయనకు సంబంధించిన లాడ్జిలో ఎలాంటి కార్యాకలాపాలు జరుగతాయన్న విషయం కూడా తెలుసన్నారు. మంత్రి కుటుంబ సభ్యులను విమర్శించిన నైతిక విలువలు లేని భాస్కర్‌నాయుడు తన స్థాయిని గుర్తుంచుకోవాలన్నారు. ఇలాగే వ్యవహరిస్తే భాస్కర్‌నాయుడుకు సంబంధించిన మొత్తం భూ అక్రమాల బండారాన్ని బయట పెట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు, పాతపేట రఫీ, నాయకులు మేడా రఘు, మధు, రవితాడూరు శేఖర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన రామనర్సప్ప



డోన్ టౌన్ : మండల విద్యాధికారి–2గా రామనర్సప్ప బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న రాజేశ్వరి ఇటీవల ఉద్యోగ విరమణ కావడంతో ఆమె స్థానంలో ఈయనను ఉన్నతాధికారులు నియమించారు. చిన్న మల్కాపురం జెడ్పీ హైస్కూల్లో పని చేస్తున్న రామనర్సప్ప ఇటీవల పట్టణంలోని కొత్తపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా బదిలీపై వచ్చారు. ఎంఈఓ 2గా బాధ్యతలు స్వీకరించిన ఈయనను ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

రంజాన్ కిట్ల పంపిణీ



పేదలకు కిట్లను అందజేస్తున్న స్ఫూర్తి సభ్యులు

డోన్ టౌన్ : రంజాన్ పండుగను పురష్కరించుకొని దాతల ఆర్థిక సహకారంతో స్ఫూర్తి సేవా సమితి సభ్యులు పట్టణంలోని పేద ముస్లిం కుటంబాలకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. బుధవారం నెలవంక దర్శనంతో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సీసంగుంతల మధు, సభ్యులు అంజియాదవ్, మోహన్‌రెడ్డి, కొచ్చెర్వు నారాయణస్వామి, వెంకటేష్, సురేష్, హుమయాన్, శివయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న బీఎస్‌ఎఫ్ జవాన్లు

ప్యాపిలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ప్యాపిలి, పోతుదొడ్డి గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాపిలి ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అల్లర్లకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



విందు వడ్డిస్తున్న నాయకులు

ప్యాపిలి: మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో ముస్లిం సోదరులకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తరుపున వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గజేంద్ర రెడ్డి తదితరులు ముస్లిం సోదరులకు విందును వడ్డించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వృషభాల యజమానులకు బహుమతులు అందజేత

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండ తాండలో ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ స్థాయి వృషభాలకు బుధవారం బండలాగుడు పోటీలను నిర్వహించారు. విజేత వృషభాల యాజమానులకు వరుసగా 10 తులాలు, 8 తులాలు, 6 తులాలు, 4 తులాల వెండి పతకాలను సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు అందజేశారు.

కేసు నమోదు

డోన్ టౌన్ : కొత్తగా ఇంటి నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ సంబంధించిన వైరింగ్ చోరీలపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ పరిధిలో గృహ నిర్మాణాలు చేపట్టిన వేణుగోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి తమ ఇళ్లకు సంబంధించి విద్యుత్ వైర్ చోరీకి గురైందని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

బేతంచెర్ల: మండల పరిధిలోని ముద్దవరంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ శివ శంకర్ నాయక్ బుధవారం తెలిపారు. గుమ్మ రమేష్ నుంచి తొమ్మిది మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 22 కుటుంబాలు



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన శివవరం గ్రామస్తులు

బనగానపల్లెరూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. బుధవారం అవుకు మండలం శివవరం గ్రామంలోని టీడీపీకి చెందిన 22 కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏలిసా, పేరుమళ్ల చెన్నప్ప, పేరుమళ్ల చంద్రశేఖర్, చెన్నయ్య, ఐజయ్య, దావీదు, జయన్న, పక్కీర, పోట్టిపాడు యాకోబు, బండి చిన్నపక్కీర, బూర్గుల వినోద్‌కుమార్, తోకలవిజయ్, తోకల దావీదు, తోకల జోసప్, బూర్గుల విజయకుమార్, బండి దానమయ్య, తోకల ఓబులేసు, బండి పెద్దహుసేనయ్య, బండి చిన్నహుసేనయ్య, ఎద్దుల చెన్నయ్య, పేరుసోముల కర్ణమ్మ, పేరుసోముల భాగ్యమ్మ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివవరం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు విరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



టీ హోటల్ నిర్వాహకురాలితో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డోన్ : మహిళల ఆర్థికాభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని, నవరత్నాలు పథకాలతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సంత మార్కెట్, పాతబస్టాండ్ ప్రాంతాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిరు వ్యాపారులకు ప్రభుత్వం ఆర్థిక అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల ఆర్థిక స్వావలంభన కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని వివరించారు. మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవతో డోన్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. డోన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల వర్తింపు

కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, కౌన్సిలర్ దినేష్‌గౌడ్ పేర్కొన్నారు. స్థానిక పాతపేటలో కౌన్సిలర్లు కురుకుందు పద్మావతి, కటిక వేణు, వెంకటేశ్వరమ్మ, శివలక్ష్మి, రైల్వే నాగేంద్ర, మౌళాబీతో కలిసి వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

భక్తులతో పోటెత్తిన ఆలయాలు



హుసేనాపురంలో సుంకులమ్మకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

కోవెలకుంట్ల: ఉగాది పండగ సందర్భంగా బుధవారం ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. కోవెలకుంట్ల పట్టణంలోని సుంకులమ్మ, మారెమ్మ, పెద్దమ్మ ఆలయాలకు బోణాలతో భక్తులు తరలిరావడంతో కిక్కిరిసిపోయాయి. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

వీరపాపులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కొలిమిగుండ్ల: ఉగాది పండుగ సందర్భంగా బెలుం శింగవరంలోని వీరపాపులమ్మ ఆలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దల కాలం నుంచి వస్తున్న ఆచారం ప్రకారం లంక బొమ్మను తయారు చేసి మేలతాళాలతో గ్రామంలోని వీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఎద్దుల బండ్లతో ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. బెలుం శింగవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామదేవతలకు బోనాలు

బేతంచెర్ల: ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో మహిళలు సామూహికంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఘనంగా కానాల సుంకులమ్మ జాతర

సంజామల: ఉగాది పండగను పురస్కరించుకుని మండల కేంద్రం సంజామలతోపాటు గ్రామాల్లో అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కానాల గ్రామంలో వెలసిన సుంకులమ్మ జాతర ఘనంగా జరిగింది. ఆ గ్రామంతోపాటు సమీప పల్లెల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు.

నివాళి

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ఆటో మోబైల్స్ స్పెయిర్‌పార్ట్స్ యజమాని నారాయణ(47) రెండు రోజుల క్రితం బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురి కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. కోలుకోలేక బుధవారం మృతి చెందాడు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, పాండురంగస్వామి దేవాలయ ధర్మకర్త రాంభూపాల్‌రెడ్డి, తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొనసాగిన చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్సవాలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు బుధవారం కొనసాగాయి. ఆలయ అసిస్టెంటెట్ కమిషనర్ కామేశ్వరమ్మ, అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం గ్రామానికి చెందిన సూర్యనారాయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి గ్రామోత్సవం జరిగింది.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్ : త్రైత సిద్ధాతం సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్రోధినామ సంవత్సర తెలుగు క్యాలెండర్లను బుధవారం స్థానిక కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస రెడ్డి సంస్థ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక డోన్ కమిటీ అధ్యక్షుడు నాగార్జున ఆధ్వర్యంలో సభ్యులు అగ్నిమాపక కేంద్రం అధికారి రంగస్వామికి, సిబ్బందికి, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో క్యాలెండర్లను పంపిణీ చేశారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ఈద్గాలు ముస్తాబు

బేతంచెర్ల: రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ఈద్గాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక కొలుములపల్లె రహదారిలోని ఈద్గాను బుధవారం మండల ఖాజీ నూర్ అహ్మద్ పరిశీలించారు. గురువారం ప్రార్థనలకు తరలివచ్చే ముస్లిం సోదరులకు షామియానాలు, తాగునీటి సౌకర్యం కల్పనపై చర్చించారు. నూర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఉదయం 8:30గంటలకు ఈద్గా దగ్గరకు చేరుకోవాలని, 9:00గంటలకు ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం అవుతాయన్నారు. వచ్చేముందు ప్రతి ఒక్కరూ ఫిత్రా దానం రూ.90 పేదలకు పంచి రావాలని సూచించారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్ క్లీనింగ్

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న 90 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను బుధవారం సర్పంచ్ నాగన్న క్లీనింగ్ చేయించారు నీటిని బయటకు పంపి పూర్తిగా శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని సర్పంచ్ ప్రజలను కోరారు.

నేడు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

ప్యాపిలి: 30 రోజుల కఠోర ఉపవాసాల అనంతరం బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో రంజాన్ పవిత్ర మాసం ముగిసినట్లు ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఈద్ ఉల్ ఫితర్ జరుపుకోవాలని ఆయన సూచించారు. ప్యాపిలి పట్టణంలో ఉదయం 7 గంటలకు క్రిందిగేరి నుంచి సామూహికంగా ఈద్గాకు చేరుకోవాలన్నారు. పట్టణ సమీపంలోని కొత్త ఈద్గాలో ఉదయం 7–45 గంటలకు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమవుతాయన్నారు. పండుగ నమాజ్ కంటే ముందు ఫిత్రా దానధర్మాలు చేయాలని ఆయన సూచించారు.

తిమ్మరాజు చెరువు కాలువకు గండి

అవుకు: మండల పరిధిలోని తిమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న కాలువకు గండి పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. చెరువు కట్టకు ఎదురుగా తూము ద్వారా పంట పొలాలకు నీరు వదిలే కాలువ ఉంది. ఒక్కసారిగా కాలువకు పెద్ద గండి పడింది. దీంతో పంట పొలాల్లోకి నీరు పారుతోంది. పంట చేతికొచ్చిన సమయంలో నీరు నష్టాన్ని మిగిల్చుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువకు నీటి పారుదలను నిలిపివేసి, తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నామని ఎస్సార్బీసీ ఈఈ సురేష్‌బాబు తెలిపారు.

కొండముచ్చు దాడులు...భయాందోళనలో ప్రజలు

డోన్ టౌన్ : నాలుగు రోజులుగా పట్టణంలో వివిధ కాలనీల్లో కొండముచ్చులు ప్రజలను గాయపరుస్తుడడంతో భయాందోళనలు చెందుతున్నారు. ఆర్టీసీ డిపో, ఇందిరానగర్, పాతపేట, కొత్తపేట తదితరకాలనీల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలను గాయపరిచిన కొండముచ్చు బుధవారం మరో ఇద్దరిపై దాడి చేసింది. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, చలం వంశీ బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించారు. వీటిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు.

వాల్టా చట్టాన్ని అమలు చేయాలి

డోన్ టౌన్ : పర్యావరణ పరిరక్షణకు తీసుకవచ్చిన వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ బుధవారం ఆర్డీఓ మహేశ్వరరెడ్డికి సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు రంగనాయకులు వినతి పత్రం అందజేశారు. పెద్దపెద్ద వృక్షాలను సైతం కొందరు అడ్డంగా నరికేస్తున్నారని, అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాల నాయకులు దొరపల్లె రాజు, నాయుడు, శ్రీరాములు, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.